పేద విద్యార్థినులకు వరం కస్తూర్బా

- ఆరు నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య
- పాఠశాలలో అన్ని సౌకర్యాలతో విద్యాబోధన



నందిపేట్(ఆర్మూర్): కుటుంబ పరిస్థితులు అనుకూలించక, ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేసిన బాలికలకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల వ్యవస్థ వరంలా మారింది. గ్రామాల్లో బాలికలను చదివించడానికి తల్లిదండ్రులు పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. ఇక దూరంగా పంపించి చదివించడమంటే చాలా కష్టం. అందుకే చాలామంది బాలికలు చదువుకు దూరమై ఇంటికే పరిమితం చేస్తున్నారు. ఇలా మధ్యలో చదువు మానేసిన బాలికలు, తల్లిదండ్రులు లేని చిన్నారులను కస్తూర్బా గాంధీ విద్యాలయం అక్కున చేర్చుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దుతోంది.

నందిపేటలో 184మంది విద్యార్థులు..

ఆర్థిక ఇబ్బందులు, దూరభారం వంటి పలు సమస్యల వల్ల చాలా మంది బాలికలు పాఠశాల విద్యకు దూరమవుతున్నారు. వారిలో అధిక శాతం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలే. అలాంటి వారికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఆశ్రయంలా మారాయి. నందిపేట మండల కేంద్రానికి సమీపంలో గల పలుగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన కస్తూర్బా విద్యాలయంలో 184 మంది బాలికలు చదువుపై ఆసక్తితో చేరి చక్కగా విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యాలయంలో చదువుకుంటున్న బాలికల్లో ఒక్కొక్కరిది ఒక్కో నేపథ్యం. ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నందున చక్కగా చదువుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. చదువుకు దూరమవుతున్న సమయంలో బాలికల పాలిట కస్తూర్బా విద్యాలయం వరంలా మారి భవిష్యత్తుకు భరోసాగా మారింది. పాఠశాలలో విద్యతో పాటు కంప్యూటర్, ఆటలు, తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చి బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. ప్రస్తుతం కస్తూర్బాలో ప్రవేశాల కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. త్వరలోనే ప్రవేశ పరీక్ష నిర్వహించనుంది.

బాలిక విద్యకు మంచి అవకాశం..



ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో మధ్యలో చదువు మానేసిన బాలికలు చదువుకునేందుకు కేజీబీవీలు ఎంతగానో దోహదపడతున్నాయి. బాలికలు ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తున్నారు. మంచి విద్య, క్రమశిక్షణతో పాటు ఆహారం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అన్ని వసతులు కల్పిస్తున్నాం.

–శాంతి కుమారి, కేజీబీవీ ప్రిన్సిపాల్, నందిపేట

పనులకు వెళ్లేదాన్ని..



మాది నిజామాబాద్ నగరం. తల్లిదండ్రులు కూలీ పని చేస్తుంటారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో నేను కూడా కూలీ పనులకు వెళ్లాల్సి వచ్చేది. మా గ్రామం వాళ్లు ఇచ్చిన సమాచారంతో ఇక్కడ చేర్పించారు. భవిష్యత్తులో బాగా స్థిరపడాలన్నదే నాకోరిక.

–మధులత, పదో తరగతి

వసతులు బాగున్నాయి..



మాది నందిపేట మండలం మారంపల్లి గ్రామం. మాది నిరుపేద కుటుంబం. కస్తూర్బా విద్యాలయంలో అన్ని వసతులు కల్పిస్తున్నారు. నాలాంటి నిరుపేదలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. కష్టపడి చదువుకుని మంచి ఉద్యోగం సంపాదిస్తాను.

–భారతి, పదో తరగతి

ఉద్యోగం సంపాదిస్తా..



మాది నందిపేట మండలం నూత్‌పల్లి గ్రామం. బతుకు దెరువు కోసం మా నాన్న దుబాయి వెళ్లాడు. మా బంధువుల సహకారంతో ఇక్కడ చేరాను. మా తల్లిదండ్రుల ఆశయం మేరకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తాను.

–కల్పన, పదో తరగతి

బీజేవైఎం నాయకుల అరెస్టు సరికాదు





ఆర్మూర్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు.. మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో..

ఆర్మూర్‌టౌన్: టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ నిందితులను శిక్షించకుండా, టీఎస్పీఎస్సీకి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులను అరెస్టు చేయడం సరికాదని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెల్పడానికి బీజేవైఎం నాయకులు హైదారబాద్‌కు వెళ్లకుండా వారిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేవైఎం నాయకులు అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టైన వారిలో ప్రధాన కార్యదర్శి ఉదయ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు భరత్, సాయినాథ్, అక్షయ్, నవీన్‌లు ఉన్నారు.

మాక్లూర్: మండలానికి చెందిన బీజేవైఎం నాయకులు దేశెట్టి శ్రీకాంత్, రాథోడ్ రాజశేఖర్‌లను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



పెర్కిట్‌లో మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ నిందితులను శిక్షించకుండా, టీఎస్పీఎస్సీకి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులను అరెస్టు చేయడం సరికాదని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెల్పడానికి బీజేవైఎం నాయకులు హైదారబాద్‌కు వెళ్లకుండా వారిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేవైఎం నాయకులు అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టైన వారిలో ప్రధాన కార్యదర్శి ఉదయ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు భరత్, సాయినాథ్, అక్షయ్, నవీన్‌లు ఉన్నారు.

మాక్లూర్: మండలానికి చెందిన బీజేవైఎం నాయకులు దేశెట్టి శ్రీకాంత్, రాథోడ్ రాజశేఖర్‌లను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



వేల్పూర్: మండల కేంద్రంలో శుక్రవారం పలు బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. జిల్లా ఆర్టీఏ సభ్యుడు రేగుల్లరాములు, ఎంపీటీసీ మహేశ్, హరికిషన్, మోహన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో శుక్రవారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. ఉప సర్పంచ్ గడ్డం గంగారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి



నందిపేట్ (ఆర్మూర్): రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని చింరాజ్‌పల్లి సొసైటీ చైర్మన్ గంగారెడ్డి కోరారు. మండలంలోని పీఏసీఎస్ చింరాజ్‌పల్లి సొసైటీలో శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. చింరాజ్‌పల్లి వైస్ చైర్మన్ తేలి నర్సయ్య, సొసైటీ డైరెక్టర్లు ఉన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

నవీపేట: మండల కేంద్రంలోని టీఎస్ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్‌లు గోపాల్, రవీంధర్, కనక మహాలక్ష్మిలు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగితెలుసుకున్నారు.

కవితపై 'ఈడీ వేధింపులు' తగవు



బోధన్: ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వ ఈడీ విచారణ పేరుతో వేధింపులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, చిట్టెపు కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివసాయి పటేల్ అన్నారు. మండలంలోని పెంటకుర్దులో శుక్రవారం ఆయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. కవిత విషయంలో ఈడీ విచారణ తీరు నిబంధనలకు విరుద్ధంగా సాగుతుందన్నారు. గతంలో ఎంపీగా, ఇప్పుడు ఎమ్మెల్సీగా కవిత జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో కృషి చేస్తున్నారన్నారు. తామంతా కవితకు అండగా నిలుస్తామని వెల్లడించారు. సర్పంచ్ శ్రీనివాసరావు, నాయకులు వడ్ల నాగయ్య, నాయకులు శ్రీనివాస్, తుకారాం, అబూద్, రమేష్ పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

రుద్రూర్ (మోస్రా): మోస్రా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిర్వహణలో ఉన్న దాక్టర్ వాటర్ ప్లాంట్‌కు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యం రానందున ఈ నెల 21కి వేలంపాట వాయిదా వేస్తున్నట్టు జీపీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్ తెలిపారు. వాటర్ ప్లాంట్ నిర్వహణపై అసక్తి గల వారు వేలంపాటకు హాజరు కావాలన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత

ఆర్మూర్‌టౌన్: 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ 'కంటి వెలుగు' శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకొని, సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ అన్నారు. పట్టణంలోని 17, 34 వార్డుల్లో శుక్రవారం ఆమె కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను అందజేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్ ఇంతియాజ్, ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ భగీరథ నీరు అందించాలి



సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గంగారాం



మిషన్ భగీరథ ఏఈని ప్రశ్నిస్తున్న సభ్యులు

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు ప్రతి ఇంటికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ నరోజి గంగారాం సూచించారు. రుద్రూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అక్కపల్లి సుజాతనాగేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సభలో ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీటీసీ పత్తి సావిత్రి మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, కొన్ని ప్రాంతాల్లో కుళాయిలు కూడా బిగించలేదని అన్నారు. రేషన్ కార్డులు లేక పేదలు ఇబ్బంది పడుతున్నారని అక్బర్‌నగర్ సర్పంచ్ గంగామణి పేర్కొన్నారు. ఎత్తొండ, పెంటకుర్దు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిద్దాపూర్ సర్పంచ్ లక్ష్మణ్ కోరారు. రుద్రూర్ మండలంలో అభివృద్ధి పనులకు రూ.7కోట్ల 37లక్షల నిధులు మంజూరయినట్లు వెల్లడించారు. ఇంకా మొదలుపెట్టని పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు. తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో బాలగంగాధర్, వైస్ ఎంపీపీ సాయిలు, కోఆప్షన్ సభ్యుడు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



సాలంపాడ్ క్యాంప్‌లో భూమిపూజ చేస్తున్న సర్పంచ్ తూము అంజమ్మ

బోధన్: సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్‌లో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ తూము అంజమ్మ, ఉప సర్పంచ్ ఆవుల శివరామిరెడ్డిలు భూమి పూజ చేశారు. భవన నిర్మాణానికి కీర్తి శేషులు తూము శివమ్మ పేరిట ఆమె భర్త తూము పెద్దిరెడ్డి 500 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. భవన నిర్మాణానికి రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఎంపీటీసీ వెంకట్రావ్, సొసైటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేత తూము రవీందర్ రెడ్డి, కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జాన్కంపేటలో సీసీ రోడ్డు..

వేల్పూర్ : జాన్కంపేట్‌లో సీసీరోడ్ల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు ప్రారంభించారు. నాయకులు సొడ రమేశ్, సొడ చందన్, శ్రీనివాస్‌రెడ్డి, తలారి శేఖర్, సత్యంరెడ్డి, జేమ్స్ గంగారెడ్డి, తాళ్ల పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

సన్నిధానం నిర్మాణానికి..

రుద్రూర్: మండల కేంద్రంలో హన్మాన్ మాలాధారణ స్వాముల కోసం నిర్మించే సన్నిధానం పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరేష్ బాబా, భాను పంతులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ పత్తి రాము, మాజీ సర్పంచ్ తోట శంకర్, ఉప సర్పంచ్ డార్ సాయిలు, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు



శివలింగానికి హారతి ఇస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపైగల శివాలయంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన నందిపేట మండలంలోని లక్కంపల్లి సెజ్ బయలుదేరారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఏబీ శ్రీనివాస్ చిన్నా, మానాల మోహన్‌రెడ్డి, మారచంద్రమోహన్, నాయకులు తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

■ లయన్స్ క్లబ్ నవనాథపురం..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం 2023–24 సంవత్సరానికి నూతన అధ్యక్షుడిగా మోహన్‌దాస్ ఎన్నికైనట్లు లయన్స్ అధ్యక్షుడు చెన్న రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రధానకార్యదర్శిగా చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారిగా రఫీగోవాహర్‌లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు.

■ రుద్రూర్ కార్యదర్శిగా గంగాధర్

రుద్రూర్: రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గంగాధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జీపీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన విఠల్‌రెడ్డి పదోన్నతిపై మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. నవీపేట్ జీపీ కార్యదర్శి గంగాధర్, రుద్రూర్‌కు వచ్చినట్టు ఎంపీడీవో బాల గంగాధర్ వివరించారు.

సమాచారం..

■ దరఖాస్తుల గడువు పెంపు

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

■ 24న మోస్రా మండల సమావేశం

రుద్రూర్: మోస్రా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో భారతి ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు అధ్యక్షతన శుక్రవారం ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

క్లుప్తంగా

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు, వేసవిలో ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పసుపు పరిశోధన అధికారి డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు, మార్కెట్ సౌకర్యం గురించి వివరించారు. అలాగే వేసవిలో సాగు చేసే ఆరుతడి పంటల గురించి తెలిపారు. సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్, ఏవోలు హరికృష్ణ, సుమన్, ఏఈవో నరేష్, రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

'జోడో' యాత్రకు తరలిరావాలి



రుద్రూర్(కోటగిరి): బాన్సువాడ నియోజకవర్గంలో నిర్వహించే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రకు ప్రజలు తరలి రావాలని బాన్సువాడ సెగ్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, పీసీసీ సభ్యుడు కాసుల బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. కోటగిరిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న ఉదయం కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ నుంచి పాదయాత్ర ప్రారంభమై బాన్సువాడ వరకు కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాల్సిందిగా ఆయన కోరారు. సమావేశంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ ఎంపీపీలు గంగాధర్ దేశ్‌ముఖ్, గంధపు పవన్‌కుమార్, పోతంగల్, కోటగిరి కాంగ్రెస్ అధ్యక్షులు పుల్కంటి సాయిలు, అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఏజెంట్ రేవంత్‌రెడ్డి



బోధన్‌టౌన్(బోధన్): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబు ఏజెంట్ అని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవిందర్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో ముద్దాయి అయిన రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే షకీల్‌పై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి మల్లారెడ్డిని బ్లాక్‌మెయిల్ చేసే బ్రోకర్ అని విమర్శించారు. నాయకులు ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు దూప్‌సింగ్, గంగారాం, అబ్దుల్లా, ఆమేర్, వాజీద్, కో–ఆప్షన్ మెంబర్ అశ్వక్, నాయకులు ఎన్‌ఆర్‌ఐ బాబు, గంగాధర్ గౌడ్, అశోక్‌రెడ్డి, వడ్ల సతీష్, సాగర్, మధు, తదితరులు ఉన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల బాలల పరిరక్షణ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ గౌతమి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ గౌతమి, కార్యదర్శిగా ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి, కన్వీనర్‌గా ఐసీడీఎస్ సీడీపీవో, సభ్యులుగా ఎంఈవో ఆంధ్రయ్య, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్లు, చైల్డ్ లైన్ ప్రతినిధి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మండల వైద్యాధికారి, పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్, సహాయ కార్మిక అధికారి, యువజన సంఘాల సభ్యులతో కూడిన కమిటీని నియమించారు.

ఆన్‌లైన్ సర్వేకు సహకరించాలి



రెంజల్(బోధన్): కార్యదర్శులు నిర్వహించే ఆన్‌లైన్ నమోదు సర్వేకు ప్రజలు సహకరించాలని సర్పంచ్‌లు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారంమిషన్ అంత్యోదయపై సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాల్లో చేడుతున్న పనులు, పెండింగ్ సమస్యలు, పూర్తయిన పనుల వివరాలను ప్రజల నుంచి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. సర్పంచ్‌లు మర్ల రమేశ్‌కుమార్, సాయరెడ్డి, గణేశ్‌నాయక్, విజయలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వ్యాపార సముదాయం ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో నిర్మించిన వ్యాపార సముదాయాన్ని బీఆర్‌ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, జెడ్పీటీసీ సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రుద్రూర్: కోటగిరిలోని శ్రీ వేద హైస్కూల్‌లో శుక్రవారం కోటగిరి లయన్స్ క్లబ్ ఆఫ్ డైమాండ్, బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర, దంత పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు తెడ్డు పోశెట్టి పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ లక్ష్మీ, నాయకులు నర్సయ్య, మౌలానా, లింగాల అబ్బన్న, లింగరెడ్డి, మధు, అన్వర్ పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం



బోధన్‌టౌన్(బోధన్): నిరంతరం ధ్యానం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సావిత్రిదేవి పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి, ధ్యానం చేశారు. ఎంపీవో మధుకర్, ధ్యాన కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం

వర్ని: నిరుద్యోగులకు అండగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చేస్తున్న నిరాహార దీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఎస్పీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి సీరడి ఈశ్వర్ అన్నారు. అరెస్ట్‌ను ఖండిస్తూ వర్నిలో శుక్రవారం నిరసన తెలిపారు. పార్టీ నాయకులు శ్యాం, కృష్ణ, శ్రీనివాస్, సాయిలు, పవన్ ఉన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నతస్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అన్నారు. పెర్కిట్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడిలోని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.